# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.14) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల బస్ స్టాండ్ వద్ద గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ సమాజ స్వాప్నికుడు,దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మాజీ సర్పంచ్ & పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,గోల్డెన్ యూత్ సభ్యులు.

గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత.ఈ కార్యక్రమంలో నాయకులు తంతరపల్లి భాస్కర్ గౌడ్,కొలిచెలిమ బాలరాజు,గోల్డెన్ యూత్ యూత్ సభ్యులు గడ్డం సుధాకర్,పంపరి మహేందర్,గడ్డం నాగ బాలరాజు, గడ్డం శ్రీకాంత్,పంపరి మహేష్,పంపరి మహిపాల్,



చిన్నగళ్ళ మహేందర్,పంపరి మధు,పంపరి ఉపేందర్, దేవరకొండ పరమేష్,దేవరకొండ జైపాల్,గడ్డం నవీన్, పంపరి పద్మారావు,బండారి శ్రీకాంత్,దేవరకొండ రూపేష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతుకు కడగండ్లను మిగిల్చిన వడగండ్ల వాన








లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14 లక్కిరెడ్డిపల్లి మండలం పందిళ్ళపల్లి గ్రామం ఎగువ వడ్డేపల్లి లో కురిసిన అకాల వడగండ్ల వర్షాల కారణంగా మామిడి రైతులు కాయలు రాలిపోవడం జరిగింది మామిడి రైతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాభావ కారణంగా పూత వచ్చినా కూడా కాయలు చాలా వరకు రాలేదని ఒకవేళ వచ్చినా ఈ దళారీ వ్యవస్థతో మేము నష్టపోతున్నామని అదికాక ఇప్పుడు పడ్డటువంటి అకాల వర్షాల కారణంగా మామిడికాయలు కాలిపోవడమే కాకుండా చాలా వరకు చెట్లు విరిగిపోయాయని అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు అలాగే ఎగువడ్డిపల్లెలో మాజీ సర్పంచ్ రెండు సంవత్సరాల క్రితం ఏర్పరచుకున్నటువంటి రేకుల షెడ్డు ఈ గాలివానకు రేకులు లేచిపోయి 100 అడుగుల దూరంలో పడ్డాయి ఇలా చాలామంది అకాల వర్షాల కారణంగా నష్టపోయి ఉన్నారు అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు

# ఘనంగా భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15
హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్ హుజూర్నగర్

పట్టణంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మీసాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ భారతరత్నం బిఆర్ అంబేద్కర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగినాయి ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై జి ముత్తయ్య వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ గారి గురించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అంబేద్కర్ గారిని కొనియాడారు ఇటి కార్యక్రమంలో పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాగయ్య ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వాముల శివారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీను ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి జక్కుల మల్లయ్య మైనార్టీ నాయకులు అజిత్ భాష మస్జిద్ సమ్మెట సుబ్బరాజు అంబేద్కర్ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి పున్నయ్య సిపిఎం పార్టీ నాయకులు పల్లా వెంకటరెడ్డి శీలం శీను మీసాల వీరబాబు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ములకలపల్లి రాంబాబు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద



వెంకటేశ్వర్లు యూత్ లీడర్ కస్తాల దిల్ మేళచెరువు హుజూర్ నగర్ పట్టణ పెద్ద మాదిగ సైదులు ఎడవెల్లి సైదులు మేళ్లచెరువు చిన్న లక్ష్మయ్య చిన్న లక్ష్మయ్య పల్లె క్రాంతి సోమపువ్వు రవీందర్ గోపాల దాస్ కిరణ్ లక్ష మల్ల నాగేశ్వరావు మెరుగ సాయి రామకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు

# గోవిందపురం మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్

హుజూర్నగర్ పట్టణంలో గోవిందపురం మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా హుజూర్నగర్ క్యాంప్ కాలనీ నందు గల జిప్సీ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ పిల్లలకు అంబేద్కర్ గారి జీవిత సారాంశాన్ని రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని తెలియజేసి మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది

